వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
VOICE OF PRAJALU
TGTEL/25/A2649
తెలుగు దినపత్రిక
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
శనివారం, మార్చి 7, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ



తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణను నియమించారు. ఈ మేరకు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎర్రబెల్లి స్వర్ణకు ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. గతంలో ఆమె వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పని చేశారు. 2002లో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికైన ఎర్రబెల్లి స్వర్ణ, నగరానికి మొట్టమొదటి మహిళా మేయర్‌గా సేవలు అందించారు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా కూడా గతంలో బాధ్యతలు నిర్వర్తించారు. ఎర్రబెల్లి స్వర్ణను రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా నియమించడంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఖమేనీ బంకర్ ధ్వంసం

## 50 యుద్ధ విమానాలతో దాడి చేశామన్న ఇజ్రాయెల్

### అది సైనిక మిలిటరీ కమాండ్ సెంటరని వెల్లడి

- భారీగా ఇజ్రాయెల్, అమెరికా దాడులు
- తీవ్రస్థాయిలో ఇరాన్ ప్రతి దాడులు
- తీవ్రత మరింత పెంచుతాం: ట్రంప్
- ఇరాన్‌తో ఎలాంటి ఒప్పందాలూ ఉండవ్
- బేషరతుగా లొంగిపోవాల్సిందేనన్న అధ్యక్షుడు
- తగ్గేదే లేదు.. భూతల దాడులకూ సిద్ధం: ఇరాన్



## ప్రజల మద్దతుతో
# పాలన సాగిస్తున్నాం

### మీ అందరి మద్దతుతనే గెలిచాం

### మాటలు, మూటలతో గెలిచి రాలేదు

### మా వద్ద ఎలాంటి అక్రమ సంపాదనా లేదు

### వర్గీకరణ కోసం చేసిన పోరాటానికి మద్దుతగా నిలిచా

### మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశంలో రేవంత్ రెడ్డి

చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళావేదికలో మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు.



హైదరాబాద్,మార్చి6 ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడున్నది మీరంతా కోరుకున్న ప్రభుత్వమని తెలిపారు. ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరంతా తమకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మార్పు కోసమే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని వివరించారు. తమది పేదల పక్షపాత ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. గత పాలకులు ఎన్నో అక్రమాలు చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. గత ఎన్నికల్లో తాము మాటలు, మూటలతో గెలవలేదని కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల మద్దతుతోనే తాము అధికారంలోకి వచ్చామని చెప్పారు.



## అసంపూర్తిగా అంబర్‌పేట ఫ్లై
## ఓవర్ సర్వీస్ రోడ్డు

- వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోండి
- సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ

# సివిల్స్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల టాప్

- ర్యాంకర్‌గా శ్రీజశ్వంత్‌చంద్ర..55వ ర్యాంకు సాధించిన పెద్దపల్లికి చెందిన సృజన
- జోధ్‌పూర్ ఎంబీబీఎస్ వైద్యుడు అనూజ్ అగ్నిహోత్రికి ఫస్ట్ ర్యాంక్
- చెన్నైకి చెందిన రాజేశ్వరి సువేకు రెండో ర్యాంక్..
- ఢిల్లీవాసి ఆకాన్ష్ ధుల్‌కు మూడో ర్యాంక్
- సివిల్స్--2025 తుది ఫలితాలు విడుదల చేసిన యూపీఎస్సీ






హైదరాబాద్: సివిల్స్--2025 ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు సత్తా చాటారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి ఏపీలోని కాకినాడకు చెందిన జీను శ్రీజశ్వంత్‌చంద్ర ఆలిండియా 23వ ర్యాంక్ సాధించగా తెలంగాణలోని పెద్దపల్లికి చెందిన గూడెల్లి సృజన 55వ ర్యాంకు సాధించారు. తెలంగాణకు చెందిన 20 మందికి వెయ్యిలోపు ర్యాంకులు లభించాయి. ఈ మేరకు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) శుక్రవారం తుది ఫలితాలను విడుదల చేసింది.



## ప్రజలను ఏమార్చే పాలన

- రెండేళ్లుగా అదే చేస్తున్నారు
- మరోమారు ప్రజలను మోసం చేసే యత్నం
- గతంలో ఇచ్చిన దరఖాస్తులకే దిక్కులేదు
- 99 రోజుల ప్రజాపాలనపై మండిపడ్డ హరీష్ రావు

## 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్



- సోషల్ మీడియాతో పిల్లలు నష్టపోవడానికి వీల్లేదు
- అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం
- 25 నూతన పాలసీలతో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం
- 3 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం
- పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం
- అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో సిఎం బాబు



## లొంగిపోవడం తప్ప ఇరాన్‌కు మరో మార్గం లేదు: ట్రంప్

- ఇరాన్ బేషరతుగా లొంగిపోతేనే ఒప్పందం ఉంటుందన్న ట్రంప్
- యుద్ధం ముగిశాక ఇరాన్‌కు మంచి భవిష్యత్తు ఉంటుందని హామీ




## ఏప్రిల్ నుంచి ఓటర్ల జాబితా మహా ప్రక్షాళన

### రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు సిద్ధమవుతున్న ఎన్నికల యంత్రాంగం

పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావం..

# 140కు పైగా విమానాల రద్దు

### దేశవ్యాప్తంగా ప్రధాన విమానాశ్రయాల్లో అంతర్జాతీయ సర్వీసుల నిలిపివేత



వాయిస్ టుడే

శనివారం, మార్చి 7, 2026

# ప్రజల మద్దతుతో పాలన సాగిస్తున్నాం

తమ వద్ద ఎలాంటి అక్రమ సంపాదన లేదన్నారు. వర్గీకరణ కోసం మాదిగ జాతి ఎంతో పోరాడిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఈ పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల నుంచీ వర్గీకరణ సమస్య ఉందన్నారు. మీ న్యాయమైన హక్కు కోసం మొదటి నుంచీ మద్దతుగా ఉన్నానని తెలిపారు. వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సైతం పంపామని వివరించారు. మిత్రుడి కోసం కొన ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని చెప్పారు. కర్ణుడి మాదిరిగా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. వర్గీకరణ అంశంలో మాదిగల వైపు న్యాయం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మీవైపే నిలబడ్డామని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత.. వర్గీకరణ కోసం ప్రకటన చేసిన తొలి రాష్ట్రం తెలంగాణనేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు ప్రభుత్వ ఉద్యోగులేనని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చామన్నారు. ప్రగతి ప్రణాళికలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఉద్యోగులకు సీఎం రేవంత్ హితవు పలికారు. తెలంగాణలో ఆర్థిక సమస్యలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం వద్ద పంచడానికి భూములు లేవన్నారు.ప్రభుత్వ ఆర్థిక వెసులుబాటు అంతంత మాత్రంగానే ఉందని తెలంగాణ సీఎం తెలిపారు. మాదిగలకు మెరుగైన విద్య అందించాలన్నదే తమ ఆలోచన అని పేర్కొన్నారు. ప్రక్షాళన చేసేందుకే విద్యాశాఖను తన వద్ద పెట్టుకున్నానని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇవన్నీ మనకు తెలియవా?.. వీళ్లు కొత్తగా ఇచ్చిందేంటి? అంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ మండిపడ్డారు. మనం బర్రెలు, గొర్రెలు కాచుకోవాలా?.. వాళ్ల పిల్లలు రాజ్యం ఏలుతారా? అంటూ ఆ పార్టీ నేతలను సీఎం రేవంత్ సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కడియం శ్రీహరి, ఎంపి కడియం కావ్య, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.





### 13 ఏళ్లలోపు వారికి

## సోషల్ మీడియా బ్యాన్

అమరావతి: రాష్ట్రంలో 13 ఏళ్లలోపు వారికి సామాజిక మాధ్యమాలను బ్యాన్ చేసే అంశంపై చర్చిస్తున్నామని ఏపీ శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవడానికి వీల్లేదన్నారు. సామాజిక మాధ్యమాల్లో విచ్చలవిడితనంపై ఐటీ శాఖ మంత్రి లోకేశ్ ఓ సిఫార్సు కూడా చేశారని సీఎం తెలిపారు. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం ప్రసంగించారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవద్దనే సంకల్పానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నారు. స్వప్రయోజనాల కోసం సాంకేతికతను ఉపయోగించుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చని , దానికి బానిసై చెడుకు ఉపయోగిస్తే నాశనమవుతారని అన్నారు. 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్ చేస్తే బాగుంటుందని సూచన వచ్చిందని, వారికి సోషల్ మీడియా అందుబాటులో లేకుండా చేసే కార్యక్రమానికి 90 రోజుల్లో శ్రీకారం చుడతామని, 13-16 ఏళ్ల లోపు వారికి ఏం చేయాలన్నదానిపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో 25 నూతన పాలసీలు తీసుకురావటం ద్వారా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. వీటితో 23 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని సీఎం తెలిపారు.రాష్ట్రంలో అభివృద్ధికి అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని పూర్తిగా రద్దు చేసి అవినీతిని కట్టడి చేశామని సీఎం చెప్పారు. జన్ విశ్వాస్ ద్వారా పాత చట్టాలను మారుస్తున్నామని.. దీనికి సంబంధించి బిల్లుకు కూడా శాసనసభ ఆమోదం తెలిపిందని సీఎం తెలిపారు. గత పాలకులు ఐదేళ్లలో 884 కి.మీ సీసీ రోడ్లు, 234 కిలోమీటర్ల బీటీ రోడ్లు వేశారని ముఖ్యమంత్రి వివరించారు. 4,998 కిలోమీటర్ల సీసీ రోడ్లను కేవలం 20 నెలల్లో పూర్తి చేయించేలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకున్నారన్నారు. పల్లె పండుగ, అడవి తల్లి బాట పేరిట గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గోశాలల నిర్మాణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం కూడా జరుగుతోందన్నారు. 9 కోట్ల పనిదినాలు కల్పించేలా కూడా ఉపముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని సీఎం తెలిపారు. నరేగా నుంచి వీబీజీ రామ్ జీ పథకానికి మార్పు జరిగిందన్నారు.

## ముంబై విమానాశ్రయంలోనే అత్యధికంగా 73 విమానాల రద్దు

### బెంగళూరు, ఢిల్లీ, కోల్‌కతాలో కూడా పలుసర్వీసులు నిలిపివేత

న్యూఢిల్లీ/ముంబై: పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల ప్రభావం భారతదేశ విమాన రవాణాపై కూడా పడింది. భద్రతా కారణాలతో శుక్రవారం దేశంలోని ప్రధాన నగరాల విమానాశ్రయాల్లో అంతర్జాతీయ విమాన సర్వీసులు భారీగా రద్దయ్యాయి. ముంబై, ఢిల్లీ, బెంగళూరు, కోల్‌కతా నగరాల్లో కలిపి మొత్తం 142 విమాన సర్వీసులు నిలిచిపోయినట్లు అధికారులు వెల్లడించారు. ముంబై విమానాశ్రయంలోనే అత్యధికంగా 73 సర్వీసులు రద్దయ్యాయి. బెంగళూరులో 33 విమానాలు, ఢిల్లీలో 29 సర్వీసులు, కోల్‌కతాలో 7 విమానాలు నిలిపివేయబడ్డాయి. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు కొంతకాలం ఈ ప్రభావం కొనసాగవచ్చని విమానయాన వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా విదేశాల్లో చిక్కుకుపోయిన ప్రయాణికులను స్వదేశానికి తీసుకురావడానికి కొన్ని విమానయాన సంస్థలు ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేస్తున్నాయి. స్పైస్‌జెట్ సంస్థ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో చిక్కుకుపోయిన ప్రయాణికులను తరలించేందుకు 14 ప్రత్యేక విమానాలను నడుపుతోంది. ఇక ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సంస్థలు జెడ్డా, మస్కట్ మార్గాల్లో తమ సర్వీసులను మళ్లీ ప్రారంభించాయి. ఆకాశ ఎయిర్ సంస్థ కూడా జెడ్డాకు పరిమిత సంఖ్యలో విమానాలను నడుపుతున్నట్లు తెలిపింది. శనివారం ముంబై, అహ్మదాబాద్, కొచ్చి నగరాల నుంచి జెడ్డాకు ప్రత్యేక సర్వీసులు నడపనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఇదే సమయంలో అహ్మదాబాద్‌లో జరగనున్న టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ నేపథ్యంలో అభిమానుల రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో విమానయాన సంస్థలు అదనపు ఏర్పాట్లు చేస్తున్నాయి. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్, ఢిల్లీ, బెంగళూరు, ముంబై నగరాల నుంచి అహ్మదాబాద్‌కు ప్రత్యేక విమానాలను నడపనుంది. అలాగే ఆకాశ ఎయిర్ సంస్థ కూడా ఆదివారం, సోమవారం రోజుల్లో ముంబై నుంచి అహ్మదాబాద్‌కు ప్రత్యేక సర్వీసులను ప్రకటించింది. ప్రస్తుతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులు ముందుగా తమ విమానాల వివరాలు తెలుసుకుని ప్రయాణం చేయాలని విమానాశ్రయ అధికారులు సూచిస్తున్నారు.

# లొంగిపోవడం తప్ప ఇరాన్‌కు మరో మార్గం లేదు: ట్రంప్ తాజా వ్యాఖ్యలు

**ఇరాన్ బేషరతుగా లొంగిపోతేనే ఒప్పందం ఉంటుందన్న ట్రంప్..**

**యుద్ధం ముగిశాక ఇరాన్‌కు మంచి భవిష్యత్తు ఉంటుందని హామీ**

**ట్రంప్ సరికొత్త నినాదం.. 'మేక్ ఇరాన్ గ్రేట్ అగైన్'.. హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌకను ముంచేసిన అమెరికా**

**యుద్ధం దెబ్బకు 90 డాలర్లకు చేరిన ముడిచమురు ధరలు**



ఇరాన్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో ఎటువంటి ఒప్పందం జరగాలన్నా, ఆ దేశం బేషరతుగా లొంగిపోవడం మినహా మరో మార్గం లేదని తేల్చిచెప్పారు. ఈ మేరకు ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ఒక పోస్ట్ చేశారు. "ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలి! ఆ తర్వాత అక్కడ గొప్ప, ఆమోదయోగ్యమైన నాయకత్వం రావాలి. అప్పుడే మేము, మా మిత్రదేశాలు కలిసి ఇరాన్‌ను వినాశనం అంచుల నుంచి బయటకు తీసుకొస్తాం. ఇరాన్‌ను ఆర్థికంగా మునుపటి కంటే బలంగా తీర్చిదిద్దుతాం. ఇరాన్‌కు గొప్ప భవిష్యత్తు ఉంటుంది" అని ట్రంప్ పేర్కొన్నారు. అంతేకాకుండా తన ఎన్నికల నినాదాన్ని గుర్తుచేస్తూ.. "మేక్ ఇరాన్ గ్రేట్ అగైన్" అంటూ కొత్త నినాదాన్ని వినిపించారు. మరోవైపు అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకుంది. క్షిపణి దాడులు, నావికాదళ దాడులతో మధ్యప్రాచ్యం అట్టుడుకుతోంది. ఇజ్రాయెల్ లెబనాన్‌లోని హిజ్బుల్లా లక్ష్యాలపై దాడులు విస్తృతం చేయగా, ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పై క్షిపణులతో విరుచుకుపడుతోంది. కొన్ని రోజుల కిందట హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌకను అమెరికా సబ్‌మెరైన్ దాడి చేసి ముంచేయడం ఉద్రిక్తతలను పతాక స్థాయికి చేర్చింది. ఈ యుద్ధంలో ఇప్పటివరకు ఇరాన్‌లో వెయ్యి మందికి పైగా మరణించగా, ఇజ్రాయెల్, లెబనాన్‌లలో డజన్ల కొద్దీ ప్రాణాలు కోల్పోయారు. టెహ్రాన్‌పై బాంబుల వర్షం కురుస్తుండటంతో వేలాది మంది రాజధానిని వదిలి పారిపోతున్నట్లు ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది. ఇదిలా ఉండగా, ట్రంప్ యుద్ధ అధికారాలను నియంత్రించేందుకు చేసిన ప్రయత్నాలను వాషింగ్టన్‌లో సెనేట్ రిపబ్లికన్లు అడ్డుకున్నారు. ప్రస్తుతానికి అమెరికా బలగాలు నేరుగా రంగంలోకి దిగకపోయినా, భవిష్యత్తులో ఆ అవకాశాన్ని వైట్‌హౌస్ కొట్టిపారేయలేదు. ఈ యుద్ధం ప్రభావం ప్రపంచ వాణిజ్యం, ఇంధన సరఫరాలపై తీవ్రంగా పడుతోంది. హోర్ముజ్ జలసంధిలో దాడుల భయంతో నౌకల రాకపోకలు తగ్గిపోవడంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 90 డాలర్లకు చేరాయి. భద్రతా కారణాల దృష్ట్యా పలు షిప్పింగ్ సంస్థలు తమ సర్వీసులను నిలిపివేస్తున్నాయి.

## ఖమేనీ బంకర్ ధ్వంసం

దుబాయ్/బీరూట్: పశ్చిమాసియాలో కల్లోల తీవ్రత ఏ మాత్రమూ తగ్గడం లేదు. ఏడో రోజైన శుక్రవారం కూడా ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా భారీ స్థాయిలో దాడులు కొనసాగించాయి. నతాంజ్, ఇస్ఫహాన్ అణు కేంద్రాలను ప్రధానంగా లక్ష్యం చేసుకున్నాయి. ఇరాన్‌వ్యాప్తంగా క్షిపణులు, బాంబుల వర్షం కురిసింది. దాడుల తీవ్రతను ఇకపై మరింత పెంచుతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు ఘాటు హెచ్చరికలు చేశారు. ఆ దేశంతో ఎలాంటి ఒప్పందాలూ, చర్చలూ ఉండబోవని స్పష్టం చేశారు. "బేషరతుగా లొంగిపోవాలి. వారి ముందున్న మార్గం అదొక్కటే"అంటూ కుండబద్దలు కొట్టారు. ఇరాన్ మాత్రం ఏ మాత్రమూ వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని పేర్కొంది. భూతల దాడులకు కూడా తాము అన్ని విధాలా సిద్ధంగా ఉన్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ ప్రకటించారు. రాజధాని టెహ్రాన్ నడి'డ్డున దివంగత సుప్రీం నేత అయతొల్లా అలీ ఖమేనీకి చెందిన రహస్య భూగర్భ బంకర్‌ను బాంబు దాడులతో తుత్తునియలు చేసినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. "రహస్య భేటీలతో పాటు యుద్ధం వంటి క్లిష్ట పరిస్థితుల్లో సమన్వయం, పర్యవేక్షణ తదితరాల కోసం ఖమేనీ ఈ బంకర్‌ను ఏర్పాటు చేసుకున్నారు. 50 యుద్ధ విమానాలతో దానిపై విరుచుకుపడ్డాం. నామరూపాల్లేకుండా ధ్వంసం చేసేశాం"అని ఇజ్రాయెల్ సైన్యం ఐడీఎఫ్ పేర్కొంది. ఖమేనీ హత్యానంతరం ఆ బంకర్ సీనియర్ కమాండర్లకు బేస్‌గా ఉపయోగపడుతున్నట్టు సమాచారం. గురువారం రాత్రంతా గుక్కతిప్పుకోకుండా జరిగిన దాడులతో టెహ్రాన్ అల్లాడిపోయింది. ఎక్కడ చూసినా భారీగా దుమ్ము, పొగ ఆకాశాన్నంటుతూ కని?పస్తున్నాయి. కీలకమైన క్షిపణి నిల్వ కేంద్రాలున్న కెర్మెన్‌షాపైనా తీవ్రస్థాయిలో దాడులు జరిగాయి. శుక్రవారం తెల్లవారుజామున అమెరికా బీ--2 స్టెల్త్ బాంబర్ విమానాలు ఒక్కోటీ 2,000 పౌండ్ల బరువుండే పెనెట్రేటర్ బాంబులను డజన్ల కొద్దీ జారవిడిచాయి! అనంతరం ఉదయం వేళ టెహ్రాన్‌లో పలుచోట్ల భారీ పేలుళ్లు వణికించాయి. దేశవ్యాప్తంగా మృతుల సంఖ్య 1,300 దాటినట్టు ప్రభుత్వం పేర్కొంది. ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలపైనా దాడులను ఇరాన్ ముమ్మరంగా కొనసాగించింది. జెరూసలేం, టెల్ అవీవ్‌తో పాటు పలు నగరాల్లో ప్రజలు భారీ సంఖ్యలో బంకర్లలో తలదాచుకుంటున్నారు.

## ప్రజలను ఏమార్చే పాలన

కాక ఇంకా చెత్తబుట్టల్లోనే మగ్గుతున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ దరఖాస్తులకు దిక్కు లేదు కానీ, మళ్లీ ఇప్పుడు పది వారాల పాటు పది రకాల నాటకాలతో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం కావడం సిగ్గు చేటని అన్నారు. రెండున్నరేండ్లలో అసలు ఏం చేసారని ప్రచారం నిర్వహిస్తున్నారు. రేవంత్ రెడ్డి గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి మీ పైఫల్యాలు ప్రచారం చెప్పుకుంటారా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికపై హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. యాక్షన్ ప్లాన్ పేరిట పాలనా వైఫల్యం నుంచి దృష్టి మరల్చేందుకు డైవర్షన్ ప్లాన్ డ్రామాకు తెర తీశారని ధ్వజమెత్తారు. ప్రచార కోసమేనని, ప్రజలకు ఒరిగేదేమి లేదని అన్నారు. 800 రోజుల పాలనలో చేసిందేం లేక, 99 రోజు ప్రణాళిక పేరిట రేవంత్ రెడ్డి మరో డ్రామాకు తెరతీసిండని ఆరోపించారు.రెండున్నరేండ్ల పాలన తర్వాత ప్రగతి ప్రణాళికలు గుర్తుకు వచ్చాయా?అంటూ నిలదీశారు.అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు, పాలన వైఫల్యాలు, కోట్లు కొల్లగొట్టేందుకు చేసిన స్కాంలు, ప్రజల ఛీత్కారాల నుంచి దృష్టి మరల్చేందుకు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మరో డైవర్షన్ ఎ÷-లాన్ అని విమర్శించారు. కోతల సమయం వచ్చినా ఈ సీజన్ ఇప్పటి వరకు రైతు భరోసా దిక్కు లేదు.గత సీజన్ పంట బోనస్ ఇవ్వక చేతులెత్తేసారు. చివరకు యూరియా కూడా సరఫరా చేయలేక రైతులను నడిరోడ్డు మీదకు ఈడ్చారు.నమ్మించి గొంతు కోసిన ఈ మోసాల గురించి రైతులకు వివరిస్తారా? చెప్పాలని డిమాండ్ చేశారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు అని ఊదరగొట్టి, అధికారంలోకి వచ్చాక యువతను మోసం చేశారు. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేశారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా మూసీ బ్యుటిఫికేషన్ పేరిట లూటీకి తెగబడ్డారు. రాజీవ్ యువ వికాసం పేరిట తీసుకున్న దరఖాస్తులు దిక్కు లేకుండా పోయాయని హరీశ్‌రావు విమర్శించారు. యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమం అంటూ కొత్త పాట పాడుతున్నారని దుయ్యబట్టారు .

## అసంపూర్తిగా అంబర్‌పేట ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు

హైదరాబాద్,మార్చి6 : అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమైన జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న రూ. 1.85 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టుల కేటాయింపులు కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ అభివృద్ధి మీద ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు తెలంగాణలో 2,800 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. మరో 2,500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. తద్వారా తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన జిల్లాలతో కలిపి మొత్తం 33 జిల్లాలు కూడా తక్కువ సమయంలోనే జాతీయ రహదారులతో అనుసంధానించామని.. ఇది చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని, ప్రయాణ సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ రూ.265 కోట్ల వ్యయంతో ఔఊ163 (గతంలో ఔఊ-202) మీద నగరంలోని అంబర్‌పేట క్రాస్ రోడ్డు వద్ద 1.5 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల్గ ÷÷-ల ఓవర్‌ను నిర్మించిందని గుర్తుచేశారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతులను అభివృద్ధి పరుస్తా..

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ మార్చ్ 6(వాయిస్ టుడే ): 132 – జీడిమెట్ల డివిజన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిజాంపేట్ సర్కిల్ భగత్ సింగ్ నగర్ ఐడిపిఎల్ వర్కర్స్ కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలసి కాలనీలోని మురుగునీటి ఔట్ లైన్, బీటీ రోడ్డు మరమ్మత్తు పనుల వంటి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతులను మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు టీ. శ్రీనివాస రావు, కోశాధికారి ఎస్వీఎన్ వాసు కుమార్, కాలనీ వాసులు ఎస్.మధు, బి.యాదగిరి, కేశవ రావు, రాఘవేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.



## కరాటే విద్యార్థులకు గ్రేడింగ్ బెల్ట్స్ ప్రదానం

హైదరాబాద్, మార్చి 06: కరాటేలో 2025 – 2026 విద్యా సంవత్సరానికి గాను బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష మార్చి 6న శుక్రవారం బడిచౌడి లోని కేంబ్రిడ్జ్ హై స్కూల్‌లో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని సమురాయ్ ప్రొఫెషనల్ కరాటే వ్యవస్థాపకుడు, డైరెక్టర్, ఇండియా స్టైల్ చీఫ్ క్యోషి సిద్ధార్థ్ షా మార్గదర్శకత్వంలో నిర్వహించారు. ఈ పరీక్షను కిక్కర్స్ మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్ ఫెడరేషన్ గ్రాండ్ మాస్టర్ చీఫ్ ఎగ్జామినర్ మాస్టర్ బి. నాగరాజ్ పర్యవేక్షణలో నిర్వహించారు. జనగాం జిల్లాకు చెందిన ఫైటర్స్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ నుండి మాస్టర్ కె. కార్తీక్ గ్రేడింగ్‌కు ఎగ్జామినర్‌గా వ్యవహరించారు. గ్రేడింగ్ పరీక్ష సమయంలో, విద్యార్థులు కటా, దాడులు, కిక్‌లు, బ్లాక్‌లు, పంచ్‌లు, ఆయుధ శిక్షణ మరియు స్పారింగ్‌తో సహా వివిధ కరాటే పద్ధతులను ప్రదర్శించడం ద్వారా వారి నైపుణ్యాలను మరియు క్రమశిక్షణను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కేంబ్రిడ్జ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఝాన్సీ మేడమ్, కేంబ్రిడ్జ్ హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీ శాంతన్ కుమార్ మరియు వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి వినతిని జె పాల్గొన్నారు, వారి ప్రోత్సాహం మరియు మద్దతు విద్యార్థులను ప్రేరేపించింది. బెల్ట్ గ్రేడింగ్ పరీక్షను విజయవంతంగా నిర్వహించడంలో మరియు విద్యార్థులలో మార్షల్ ఆర్ట్స్‌ను ప్రోత్సహించడంలో సహకరించినందుకు పాఠశాల యాజమాన్యం మరియు ప్రముఖులకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని అభినందించిన కాంగ్రెస్ నాయకులు

కుత్బుల్లాపూర్ మార్చ్ 6(వాయిస్ టుడే ): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు (ప్రజా వ్యవహారాలు) . వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా, వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి మరియు అధికార ప్రతినిధి డీసీసీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేసి, వారి రాజకీయ ప్రయాణం మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ ముదిరాజ్,మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల సంజీవరెడ్డి,కే ఏం గౌరీష్,బట్ట పాలకృష్ణ,గడ్డం రాజేందర్ రెడ్డి,మన్నే రాజు, లక్ష్మ రెడ్డి,మైసిగారి శ్రీనివాస్, రషీద్, ఆలేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీవెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఎంపీ వద్దిరాజు మనుమరాలు తారుణి అన్నప్రాసన



హైదరాబాద్, మార్చి 07 (వాయిస్ టుడే న్యూస్): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మనుమరాలు తారుణి అన్నప్రాసన మహోత్సవం శుక్రవారం ఉదయం ఘనంగా జరిగింది. రవిచంద్ర--విజయలక్ష్మీ దంపతుల కుమారుడు నిఖిల్ చంద్ర -- అనీల దంపతుల చిన్న కుమార్తె తారుణి అన్నప్రాసన కార్యక్రమం హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాల నడుమ ఈ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా జరిగింది.

ఈ మహోత్సవంలో తారుణి మేనత్త డాక్టర్ గంగుల గంగాభవాని, అమ్మమ్మ రేవతి పద్మ, మేనమామ--అత్తయ్య వరుణ్--సాగరిక, పిన్ని--బాబాయ్ డాక్టర్ గాయత్రి--రాము, అక్క సహశ్రిక తదితర కుటుంబ సభ్యులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. తరువాత ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వారికి శాలువాలు కప్పి సత్కరించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.




## యూరో కిడ్స్ ప్రీ స్కూల్ ఫస్ట్ అనువల్ డే కార్యక్రమం

కుత్బుల్లాపూర్ మార్చ్ 6(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గశీ 286 కుత్బుల్లాపూర్ డివిజన్(132 జీడిమెట్ల డివిజన్)పరిధి ఎచ్.ఏ.ఎల్ రాఘవేంద్ర కాలనీ లో యూరో కిడ్స్ ప్రీ స్కూల్ కరస్పాండెంట్ మధు కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యూరో కిడ్స్ ప్రీ స్కూల్ ఫస్ట్ అనువల్ డే కార్యక్రమం లో పాల్గొని వేదిక మీద చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలను వీక్షించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు సిద్ధిరాములు,సమ్మయ్య నేత,సతీష్ చక్రవర్తి,బాసుపల్లి సందీప్ గౌడ్,శివ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశించిన స్పందించని కాంగ్రెస్ ప్రభుత్వం

### తెలంగాణ ఉద్యమకారుల దళిత పోరం గౌరవ అధ్యక్షులు టిఎన్. వంశీకృష్ణ తిలక్




హైదరాబాద్, మార్చి 06: తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలాలు పెన్షన్ ఐడి కార్డులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం బాధాకరమని తెలంగాణ ఉద్యమకారుల దళిత పోరం గౌరవ అధ్యక్షులు టిఎన్. వంశీకృష్ణ తిలక్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. ఉద్యమకారులకు వసతులు కల్పించాలని 8 వారాల లోపు అమలు చేయాలని హైకోర్టు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆదేశించిందని తెలిపారు. ఉద్యమకారులను అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల దళిత పోరం రాష్ట్ర అధ్యక్షులు కర్రి సునీల్ కుమార్ మాట్లాడుతూ. మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడింది, జండా మోసింది.. డప్పు కొట్టింది.. ధర్నాలు చేసింది.. టిఆర్ఎస్ జండా పట్టి. ముందు ఉద్యమాలు నడిచింది దళితులేనన్నారు. దళితులంటే ఎస్సీలు, బీసీలు ఎస్టీలు, మైనార్టీలు అగ్రవర్ణ పేదలందరూ కూడా అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో దళిత సామాజిక వర్గం కిందకే వస్తారని అన్నారు. ఇలాంటి నిరుపేదలకు తీవ్రంగా అన్యాయం జరిగిందని అన్నారు. తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు గడిచిన కూడా.. పాలకులు తెలంగాణ ఉద్యమకారులపై.. కక్షపూరితంగా ఉన్నారని.. ఇకనైనా ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. తెలంగాణ ఉద్యమకారుల దళిత ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరాటాల రామన్న మాట్లాడుతూ.. మేము తెలంగాణ రాష్ట్రంలో.. అన్ని పార్టీలలో ఉన్న ఉద్యమకారులను కలుపుకొని. తెలంగాణ ఉద్యమకారుల హక్కులు నెరవేర్చటందుకు. పార్టీలకతీతంగా కుల మతాలకతీతంగా ఉద్యమం చేస్తున్నామని, తెలంగాణ ఉద్యమకారులను టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, ఇలాంటి మిగతా పార్టీలు కూడా.. ఉద్యమకారులను గౌరవించడం లేదని అన్నారు. కార్యక్రమంలో పెద్దలు బాలయ్య, డాక్టర్ మహిపాల్, ఉద్యమకారుడు మహేష్ రెడ్డి, మాస్టర్ విక్రమ్, కేబి శ్రీధర్. భాస్కర్, రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## నూతన ఆవిష్కరణలు చేయాలి

### ఓయూ ఫిజిక్స్ విభాగం హెచ్ ఓడి డాక్టర్ ఎం.ప్రసాద్

హైదరాబాద్,ఫిబ్రవరి 06: వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను పెంచుతాయని ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం హెచ్ ఓడీ డాక్టర్ ఎం.ప్రసాద్ అన్నారు. జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డి. జోసఫిన్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నారాయణగూడ లోని పద్మశాలి భవన్ లో 'న్యూరోనోవా సైన్స్ ఫెస్ట్' ను నిర్వహించారు. విద్యార్థులు రూపొందించి ప్రదర్శించిన ప్రాజెక్టులను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పరిశోధనలపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందన్నారు. డిగ్రీ చదివే విద్యార్థులు పరిశోధనా రంగంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. యువత తమ బాధ్యతలను గుర్తించి సరైన మార్గంలో పయనించాలని కోరారు. కొత్త పరిశోధనలు చేస్తూ విద్యార్థులు శాస్త్రవేత్తల స్థాయికి ఎదగాలని అన్నారు. మానవ వికాసానికి కొత్తక్రొకొ ఆవిష్కరణలు జరపవలసి ఉంటుందని అన్నారు. విద్యార్థి దశలో పరిశోధన తత్వాన్ని విజ్ఞాన ప్రదర్శనల ద్వారా చేకూరుతుందని అతను చెప్పారు. ప్రతి విద్యార్థి విజ్ఞాన ప్రదర్శన పోటీలో పాల్గొని తన విజ్ఞతను ప్రదర్శించాలని అన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ర్యాంప్ వాక్ ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో జాగృతి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఓ.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ డి. జోసఫిన్ రెడ్డి, కార్యదర్శి ఎ. శశికిరణ్ రెడ్డి, ఎన్. నీతారెడ్డి, సంతోష్ రెడ్డి, మధుసూధన్, ఓప శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గో సంరక్షణ చట్టాలను అమలు చేయాలి

హైదరాబాద్,మార్చి 06: గో రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం కఠిన చట్టాలను తెచ్చినప్పటికీ, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసినప్పుడే ఆ చట్టాలకు అర్థం ఉంటుందని తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. శ్రీ కాశీ విశ్వనాథ ఆలయ ప్రాంగణంలోని గోశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పణ్ ఆధ్వర్యంలో శుక్రవారం గోవులకు ఉచితంగా ఖనిజ మిశ్రమాన్ని, దాణాను పంపిణి చేశారు. ఈ సందర్భంగా కాచిగూడ లోని గోశాల ఫెడరేషన్ కార్యాలయంమలో ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న మేత ఖర్చులు, మేత భూమల కొరత వల్ల రైతులు ఉత్పాదకత లేని పశువులను పోషించలేక ఇబ్బందులు పడుతునాని పేర్కొన్నారు. కేవలం భావోద్వేగాలతో కాకుండా, శాస్త్రీయ పద్దతుల్లో గో సంరక్షణ జరగాలని ఆయన సూచించారు. ప్రతి జిల్లాలో యానిమల్ వెల్ఫేర్ ఆఫీసర్లను నియమించాలని అన్నారు. దేశవాళీ ఆవు జాతులను రక్షించుకోవాలని అన్నారు. గోమయం, గోమూత్రం ద్వారా సేంద్రియ ఎరువులు, బయోగ్యాస్ తయారీని ప్రోత్సహించి రైతులకు ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు. లయన్స్ ఇంటర్నేషనల్ యానిమల్ వెల్ఫేర్ విభాగం చైర్మన్ ప్రేమ్చంద్ మునోత్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పణ్ అధ్యక్షుడు ప్రదీప్ అగర్వాల్, అనురాధ బన్సల్, భక్తరామ్, గోశాల మేనేజర్ ఆర్య సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## 17వ వార్డులో బాధిత కుటుంబానికి ఆహార సహాయం అందజేత

స్టేషన్ ఘనపూర్, మార్చి 6: స్టేషన్ ఘణపూర్ మున్సిపాల్టీ లోని 17వ వార్డులో నీల మహేందర్ (కన్నీ) 35 ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్టేషన్ ఘణపూర్ మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ పొన్నం స్వరూప–రాజయ్య మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కేజీ బియ్యం(ఆహార సహాయం) అందజేసి మానవత్వం చాటుకున్నారు. రాబోయే రోజుల్లో పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు మాజీ యంపిటిసి గోనెల ఉపేందర్ నాయకులు పొన్నం నాగరాజు, నీల పరశురాములు, మునిగేల రాజు, శగా రాజు, మునిగల రమేష్, పండుగ అశోక్, మునిగేల మధు, ఊరిడి శ్రీను,వేముల రాము, పిట్టల హరీష్, పిట్టల చంద్రయ్య, పొన్నం రమేష్ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు ఎల్లప్పుడూ ముందు ఉంటా..

### జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్..

జూబ్లీహిల్స్ 6 మార్చ్ (వాయిస్ టుడే ) 12 డివిజన్లో 38 కోట్ల నిధులతో138..పనుల శంకుస్థాపన..చేసిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్.. మరియు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పాల్గొన్నారు.. వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా 138 అభివృద్ధి పనులు ప్రారంభించాలని అనుకున్నా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్.. తెలంగాణ రేవంత్ రెడ్డి ప్రజలకు అండగా ఉంటూ వాళ్ళ సమస్యలు తెలుసుకొని అభివృద్ధి పనులు కూడా చేయడం జరుగుతుందని తెలిపిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వనం సంగీత శ్రీనివాస్ యాదవ్.. సీ ఎన్ రెడ్డి బాబా ఫసియుద్దీన్.. కాంగ్రెస్ సీనియర్ లీడర్ భవాని శంకర్.... అబ్దుల్ మజీద్..కిరణ్ యాదవ్.. మనోజ్ యాదవ్..ఫిరోజ్ ఇతరులు పాల్గొన్నారు..

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శనివారం 7 మార్చి 2026



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా దుండిగల్ సర్కిల్-59లో స్పెషల్ శానిటేషన్ కార్యక్రమం నిర్వహణ

కుత్బుల్లాపూర్ మార్చ్ 6(వాయిస్ టుడే ): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం (మార్చి-6, నుండి జూన్-12) లో భాగంగా స్పెషల్ శానిటేషన్ కార్యక్రమము సర్కిల్ ఆఫీస్, వార్డ్ ఆఫీసులు, అంగన్వాడి సెంటర్లు, గవర్నమెంట్ స్కూలు, మరియు గవర్నమెంట్ హాస్పిటల్స్ నందు ఆఫీస్ పరిసరాలను శుభ్రంగా, హైజెనిక్ గా ఉంచాలని, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశించినారు, వారి ఆదేశాల ప్రకారం దుండిగల్ సర్కిల్ -59,ఆఫీస్ నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞ ను దుండిగల్ సర్కిల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ , సర్కిల్ ఆఫీస్ నందు ఆఫీస్ స్టాఫ్ అందరితో ప్రతిజ్ఞ చేయించినారు, తరువాత ఆఫీస్ లోపల ఆఫీస్ పరిసరాలు శుభ్రపరిచినారు, అదేవిధంగా అన్ని వార్డ్ ఆఫీసుల యందు ఆఫీసులను, పరిసరాలను శుభ్రపరచడం జరిగింది, ఈ కార్యక్రమంలో దుందుగల్ సర్కిల్ ఎ ఎం సి లు, లక్ష్మయ్య, నగేశ్ బాబు, ఏసీపీ శ్రీనివాస్,ఎ ఈ లు సురేందర్ నాయక్, అభిరామ్, వార్డ్ ఆఫీసర్స్, మహిళా రిసోర్స్ పర్సన్స్,, మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు.



## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ చేసిన బొంగునూరి కిషోర్ రెడ్డి

కుత్బుల్లాపూర్ మార్చ్ 6(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ ప్రగతి నగర్ దూలపల్లి కొంపల్లి జీడిమెట్ల కుత్బుల్లాపూర్ గుండ్లపోచంపల్లిప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్నులను పంపిణీ చేసిన బి కే ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం 10వ తరగతి తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థిని విద్యార్థులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి తమ ట్రస్ట్ ద్వారా బహుమతులు ఆర్థిక ప్రోత్సాహం అందజేస్తామని తెలియజేశారు అదేవిధంగా మధ్యతరగతి పేద విద్యార్థులకు అండగా ఉండి వారి చదువుకు అన్ని విధాల బికేఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందని తెలియజేశారు విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు శివకుమార్ గౌడ్ , దప్పు నరేందర్ , ఏరోళ్ల విష్ణు ,తాటికాయల కోమలత ఎ బ్లాక్ ప్రెసిడెంట్ మేడ్చల్ నియోజకవర్గం, అబ్బు, మమత గుండ్లపోచంపల్లి కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ టీం బి కె ఆర్ బృందం ప్రశాంత్ రెడ్డి,ప్రసాద్,జగన్,పునీత్ మరియు తదితరులు పాల్గొన్నారు.




## సివిల్స్ ఫలితాల్లో అమిగోస్ విద్యార్థుల ప్రతిభ

సికింద్రాబాద్, మార్చ్ 0 6 (వాయిస్ టుడే ప్రతినిధి): సివిల్స్ పరీక్షా ఫలితాల్లో అమిగోస్ ఐఏఎస్ అకాడమీ అభ్యర్థులు ప్రతిభ చాటారు .ఈ సందర్భంగా గాంధీనగర్ లోని అమిగోస్ ఐఏఎస్ అకాడమీ నిర్వాకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రోగ్రాం డైరెక్టర్ మధు, మెంటర్స్ జయేందర్ ,పెంచలయ్య, నిఖిల్ , అభ్యర్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సివిల్స్ ఫలితాలులో తమ అకాడమీ అభ్యర్థులు తమ ప్రతిభను కనబరిచారని తెలిపారు. ముఖ్యంగా శ్రీకాకుళం కు చెందిన రాము (463) ర్యాంకు సాధించగా, కేరళకు చెందిన కాజల్ రాజ్ (167 ) ర్యాంక్స్ , యశ్వంత్ కుమార్ (409), శ్రవణ్ కుమార్ (768) ర్యాంకులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా వీరిని అకాడమీ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ ర్యాంకులు సాధించడం పట్ల క్రమశిక్షణతో కూడిన శిక్షణ పొందడం ద్వారా ఈ ఫలితాలు సాధించామని ఆనందం వ్యక్తం చేశారు.




## బీసీ ఎస్సీ ఎస్టీలపై దాడులు పెరిగాయి

### నాగర్ కర్నూల్ కుమ్మెర బాధితులకు న్యాయం చేయాలి: విశారదన్ డిమాండ్

సికింద్రాబాద్, మార్చ్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీలపై కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో దాడులు పెరిగాయని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం హైద్రాబాద్ ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రజక సంఘాల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ధర్నా లో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుమ్మెర నిందితులపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేసి బాధిత కుటుంబానికి కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. ఒక ఇల్లు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని వారికి పోలీసుల రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇకపై ఈ ఆందోళన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంగా న్యాయం జరిగే వరకూ బాధితుల తరపున పోరాటం చేస్తామని అన్నారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం యాదవ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఐ ఏ ఎస్ చిరంజీవులు, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మెన్ బాలరాజు గౌడ్, విమలక్క , సంధ్య, కుమ్మెర బాధితులు , పెద్ద ఎత్తున బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# సమగ్ర సమాజాన్ని నిర్మించడమే భారత రాజ్యాంగ లక్ష్యం

## ఓయూ విసి ప్రొఫెసర్ కుమార్...

సికింద్రాబాద్, మార్చి 06 (వాయిస్ టుడే ప్రతినిధి): వెనుకబడిన వర్గాలకు విద్య,ఉపాధి, పాలనలో సమాన అవకాశాలు కల్పించి, సమగ్ర సమాజాన్ని నిర్మించడమే భారత రాజ్యాంగ లక్ష్యమని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగారం అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "తెలంగాణలో వెనుకబడిన తరగతులకు 42% రిజర్వేషన్లు -- సామాజిక న్యాయం: విధానాలు సవాళ్లు --భవిష్యత్ కార్యాచరణ" అనే అంశంపై శుక్రవారం రూసా 2.0 సౌజన్యంతో జాతీయ సదస్సు నిర్వహించారు. రాజనీతి శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చలమల్ల వెంకటేశ్వ ర్లు కన్వీనర్‌గా వ్యవహరించిన ఈ సదస్సుకు హాజరైన వీసీ ప్రొఫె సర్ కుమార్ మాట్లాడుతూ చారిత్రక కారణాల వల్ల వెనుకబడిన వర్గాలకు విద్య,ఉపాధి, పాలనలో సమాన అవకాశాలు కల్పించి, సమగ్ర సమాజాన్ని నిర్మించడమే భారత రాజ్యాంగ లక్ష్యమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, సరైన ప్రాతినిధ్యం అనేవి శక్తివంతమైన ప్రజాస్వామ్యానికి పునాదులని, సామాజిక న్యాయం, కలుపుకొనిపోయే వృద్ధిపై మేధోపరమైన చర్చలకు, పరిశోధనలకు విశ్వవిద్యా లయాలు వేదికలుగా నిలవాలని ఆయన పిలుపు నిచ్చారు.



సామాజికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ అంశంపై జాతీయ సదస్సును నిర్వహించిన రాజనీతి శాస్త్ర విభాగాన్ని ఆయన అభినందించారు. ప్రజాస్వామ్య చర్చలకు, అభ్యుదయ భావాలకు, సామాజిక న్యాయ పోరాటాలకు ఉస్మానియా యూనివర్సిటీ ఎప్పుడూ అగ్రభాగాన ఉంటుందని ఆయన గుర్తుచేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో దామాషా ప్రకారం తగిన ప్రాతినిధ్యం లభించాలంటే వెనుకబడిన తరగతులకు 42% రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ న్యాయమైనదని పేర్కొన్నారు. మెజారిటీ జనాభా కలిగిన బీసీల అభివృద్ధి ద్వారానే నిజ మైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ పార్లమెంటు సమావేశాల్లో బీసీల 42 శాతం బిల్లును ప్రవేశపెట్టి అమలు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ ఐఎఫ్ అధ్యక్షుడు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల సాధికారతకు రాజ్యాంగపరమైన రక్షణలు, విధానపరమైన సంస్కరణలు, సంస్థాగత యంత్రాంగం ప్రాముఖ్యతను వివరించారు. ఈ సదస్సులో ప్రముఖ విద్యావేత్తలు ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వేశ్వరరావు, ప్రొఫెసర్ ఎస్. సుదర్శన్ రావు ,ప్రొఫెసర్ ఎం. స్వర్ణలత ముఖ్య వక్తలుగా పాల్గొని బీసీ రిజర్వేషన్ల ,చారిత్రక, రాజ్యాంగ, రాజకీయ, సామాజిక-ఆర్థిక అంశాలపై లోతైన విశ్లేషణ చేశారు. ఈ కార్యక్రమాన్ని రాజనీతి శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చలమల్ల వెంకటేశ్వ ర్లు కన్వీనర్‌గా, విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎం. కృష్ణ కుమార్ కో-కన్వీనర్‌గా నిర్వహించారు. డాక్టర్ సబావత్ రవి కూడా కో-కన్వీనర్‌గా వ్యవహరించారు.

## హెచ్ సి ఏ లో అవినీతిపై విచారణ జరపాలి..

### భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (DYFI)

ముషీరాబాద్, మార్చ్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో జరుగుతున్న నిధుల దుర్వినియోగం అవినీతిపై, ప్రభుత్వం విచారణ చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (ణ్ఖీ×) హైద్రాబాద్ జిల్లా కార్యదర్శి ఎండీ.జావేద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బోర్డు అవినీతిలో కూరుకుపోయిందనీ, గతంలో ఉన్నటువంటి బోర్డు అధ్యక్షులు అవినీతి జరిగిందని తెలిసినప్పటికీ ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరిస్తుందన్నారు. ఎచ్.సి.ఏ బోర్డు వ్యవహారశైలిని చూసి బి.సి.సి.ఐ హైదరాబాద్ లో ఆడాల్సిన క్రికెట్ మ్యాచ్ లను వేరే రాష్టంలో ఆడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఐ.పి.ఎల్ టికెట్ల కుంభకోణం, అడిట్ బిల్లులు, కిట్ల కొనుగోలుపై అసంతృప్తిగా దర్యాప్తు చేసిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, క్రీడా శాఖ మంత్రి జోక్యం చేసుకొని నిధుల దుర్వినియోగంపై సమగ్రంగా దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోని, బోర్డు ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేసారు.




## సివిల్స్ పరీక్షా ఫలితాలలో అత్యధిక ర్యాంకులు సాధించిన లా ఎక్సలెన్స్ విద్యార్థులు

సికింద్రాబాద్, మార్చ్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): సివిల్ పరీక్ష ఫలితాలలో ల ఎక్స్లెన్స్ విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు.. ఈ సందర్భంగా అశోక్ నగర్ చౌరస్తా వద్ద గల లా ఎక్స్లెన్స్ ఐఏఎస్ అకాడమీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో కలిసి చైర్మన్ చైర్మన్ డాక్టర్ పాలడుగు రాంబాబు, డైరెక్టర్ రామ్మోహన్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. తెలుగు రాష్ట్రాల విద్యార్థులు దాదాపు 492 ర్యాంకులు సాధించారని ఇది గర్వకారణం అన్నారు. అందులో 100 లపు 12 ర్యాంక్‌లు మొత్తం 85 ర్యాంకులు సాధించింది లా ఎక్సలెన్స్ విద్యార్థులు విజయ డంకా మోగించారు అని తెలిపారు. మా అకాడమీ గత కొన్ని సంవత్సరాలుగా స్థిరమైన ర్యాంకులు సాధిస్తూ దక్షిణ భారతదేశంలో నెంబర్ వన్‌గా ఎదిగిందన్నారు. లా ఎక్స్లెన్స్ ఐఏఎస్ అకాడ ఉత్తమ విద్యను అందించేందుకు డిగ్రీ ప్లేస్ ఐఏఎస్ తో పాటు ఇంటర్ జేఈఈ, నీట్ ఇంటర్ ప్లస్ ఐఏఎస్ క్లాట్ జిఎంటి కోర్సులతో హైదరాబాద్ నగరంలోని ఆదిభట్ల కొంపల్లిలో విద్యాసంస్థల ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించారు.




## జనసేన ఉద్యమి సభ్యత్వ ప్రక్రియ

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో జనసేన ఉద్యమిసభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. జనసేన పార్టీ పై ఆసక్తి ఉన్న సభ్యులు ఇందులో చేరి తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలియజేశారు సభ్యత్వం తీసుకున్న వారికి ఇన్సూరెన్స్ సదుపాయం కల్పిస్తుందని ఉంటుందని తెలిపారు.

జనసేన ఉద్యమి సభ్యత్వం తో పాటుగా అందిస్తున్న పూర్తి వివరాలు

1.ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల బీమా

2.ప్రమాదవశాత్తు కాళ్లు, చేతులు,కళ్ళు ఏదైనా రెండు అవయవాలు కోల్పోయినట్లయితే 5 లక్షల బీమా

3.ప్రమాదవశాత్తు ఒక కాలు చేయి కళ్ళు కోల్పోయినట్లయితే 2.5 లక్షల వరకు బీమా వర్తిస్తుంది

4.ప్రమాదవశాత్తు పూర్తి వైకల్యం కలిగిన పక్షంలో 5 లక్షల ప్రమాద బీమా అందించబడుతుంది





# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత

యాదగిరిగుట్ట (వాయిస్ టుడే): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపోలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.మహిళ కండక్టర్ల కు చీరలు అందజేశారు. అనంతరం ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళ కాంగ్రెస్ నాయకురాళ్లతో కలసి మహిళ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు.. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం మరియు సామాజిక సంస్థలు కలిసి పనిచేయాలని పేర్కొన్నారు.అలాగే మహిళల కృషిని ప్రశంసిస్తూ, వారి అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# పీఎం సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రీడాకారుల ప్రతిభకు వేదిక

## అర్హత సాధించిన టీంలకు అంబేద్కర్ స్టేడియంలో క్రీడా పోటీలు షురూ



కరీంనగర్,మార్చి 06(వాయిస్ టుడే): ఖేలోఇండియాలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుమేరకు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు,కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తలపెట్టిన ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం ప్రోగ్రాంలో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ స్థాయి క్రీడా పోటీలు స్థానిక అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం లోని అన్ని అసెంబ్లీ కేంద్రాల్లో వివిధ క్రీడా పోటీల్లో అర్హత సాధించి,విజేతలుగా నిలిచిన టీంలకు పోటీలు నిర్వహించారు.క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి,రెడ్డబోయిన గోపి,నగరపాలక సంస్థ మేయర్ కోలగని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావు, హాజరయి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవన శైలిలో క్రీడలు ఒక భాగమని,క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకునే కాకుండా,మానసిక సమస్యలను దూరం చేస్తాయన్నారు.ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు.క్రీడలు క్రమశిక్షణ, బృందస్ఫూర్తి, జట్టుగా పనిచేసే తత్వం,నాయకత్వ లక్షణాలు,వ్యూహరచన నైపుణ్యం,విమర్శనాత్మక ఆలోచన అలవాడేలా చేస్తాయన్నారు.ఈ ఆధునిక కాలంలో విద్య ఎంత అవసరమో క్రీడలు అంతే అవసరం అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రతి పార్లమెంటు నియోజకవర్గం ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యంగా ఈ క్రీడా పోటీలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ముఖ్యంగా యువతకు ఇదొక మంచి వేదిక అయిందన్నారు.పార్లమెంట్ పరిధిలో నిర్వహించే వివిధ క్రీడలకు మంచి రెస్పాన్స్ వచ్చిందని,అసెంబ్లీ స్థాయిలో జరిగిన పోటీల్లో విజేతలుగా నిలిచి అర్హత సాధించిన సాధించిన జట్టులకు పార్లమెంట్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పార్లమెంటు స్థాయిలో విజేతలుగా నిలిచే మొదటి,రెండవ స్థానం పొందిన టీంలకు ఈనెల 8 న బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి,కార్పొరేటర్ లు బోయిన్పల్లి ప్రవీణ్ రావు,కేపీ చంద్ర,నాంపల్లి శ్రీనివాస్ , తాటి ప్రభావతి,పెద్దపల్లి శ్రీలేఖ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ గుజ్జశ్రీనివాస్, ఎర్రం మహేష్,కరండ్ల మధుకర్, తణుకు సాయి కృష్ణ,శ్రవణ్, విమల్ పాల్గొన్నారు.




## తొర్రూరు పట్టణ అభివృద్ధికి సహకరించాలి

### మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్

తొర్రూరు, మార్చి 6 వాయిస్ టుడే : తొర్రూరు పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని తోరూర్ మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మునిసిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక షెడ్యూల్ ప్రకారం మున్సిపాలిటీలోని కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బందులచే ప్రతిజ్ఞ చేయించి, 10వ వార్డులో పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడానికి శ్రీకారం చుట్టిందని, దీనిలో భాగంగా మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరు సమన్వయంతో పట్టణ అభివృద్ధికి పాటుపడాలన్నారు.

అన్ని వార్డులలో పనులు జరిగే విధంగా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువకులను భాగస్వామ్యం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ సోమ రజని రాజశేఖర్, కౌన్సిలర్లు తూర్పాటి రవి, మాడుగుల భవానిలత, అల్లం శ్యామల, కిన్నెర కవిత, ముద్దసాని సురేష్, ధరావత్ పద్మ,చకిలేల అలివేణి, జాటోత్ భద్రు నాయక్, మున్సిపల్ సిబ్బంది,మెప్మా, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు. తోరూర్ మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మునిసిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక షెడ్యూల్ ప్రకారం మున్సిపాలిటీలోని కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బందులచే ప్రతిజ్ఞ చేయించి, 10వ వార్డులో పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడానికి శ్రీకారం చుట్టిందని, దీనిలో భాగంగా మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరు సమన్వయంతో పట్టణ అభివృద్ధికి పాటుపడాలన్నారు.

అన్ని వార్డులలో పనులు జరిగే విధంగా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువకులను భాగస్వామ్యం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ సోమ రజని రాజశేఖర్, కౌన్సిలర్లు తూర్పాటి రవి, మాడుగుల భవానిలత, అల్లం శ్యామల, కిన్నెర కవిత, ముద్దసాని సురేష్, ధరావత్ పద్మ,చకిలేల అలివేణి, జాటోత్ భద్రు నాయక్, మున్సిపల్ సిబ్బంది,మెప్మా, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ మోడ్‌లో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం

### కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై పవర్ ప్రజెంటేషన్



కరీంనగర్,మార్చి06(వాయిస్ టుడే):జిల్లాలో మిషన్ మోడ్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.కరీంనగర్ జిల్లాలో 99 రోజులపాటు చేపట్టనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన పవర్ ప్రజెంటేషన్ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను వివరించారు.ఈ కార్యక్రమం మార్చి 6న ప్రారంభమై జూన్ 12 వరకు కొనసాగుతుందన్నారు.ఐదు స్థాయిలో ఈ కార్యక్రమం కన్నుల పండుగల సాగుతుందన్నారు.ఏప్రిల్ 2న గ్రామస్థాయిలో ఏప్రిల్ 16న మండల స్థాయిలో,మే 2 న నియోజకవర్గస్థాయిలో జిల్లాస్థాయిలో మే 22న రాష్ట్రస్థాయిలో జూన్ 2న కార్యక్రమంసాగుతుందన్నారు.99 రోజుల కార్యక్రమం లో భాగంగా 10 థీమ్స్ తో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఇందులో భాగంగా పరిసరాల పరిశుభ్రత మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల పరిష్కారం ఆరోగ్యము సురక్షితంగా చేరండి సంక్షేమము పిల్లల భద్రత మరియు రక్షణ మరియు డ్రగ్స్ కు నో,రైతులు వ్యవసాయం విద్యా యువత మరియు క్రీడలు మహిళలు పర్యవరణం సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం ముందుండి విజయవంతంగా చేపడుతుందని తెలిపారు. మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# "స్కూల్ అడిగితే సంకెళ్లా? ప్రభుత్వ విప్ పర్యటన వేళ చందుర్తిలో అక్రమ అరెస్టుల పర్వం!"

-చందుర్తి గడ్డపై వికటించిన 'ఇందిరమ్మ రాజ్యం'.. వినతిపత్రం ఇవ్వడమే నేరమా?"

-ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు సొంత నియోజకవర్గ ప్రజలంటే ఎందుకు భయం!"

**-అభివృద్ధి అడిగితే అణిచివేతా? చందుర్తిలో వార్డు మెంబర్ మర్రి రమేష్ అరెస్టుపై భగ్గుమంటున్న జనం!"**

**– ఖబడ్దార్ కాంగ్రెస్..! విద్యార్థుల భవిష్యత్తును తాకట్టు పెడితే చందుర్తి ప్రజలు క్షమించరు!"**



చందుర్తి, మార్చి 06 (వాయిస్ టుడే) : తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అణిచివేత ధోరణితో తన అసలు స్వరూపాన్ని బయటపెట్టుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల అభివృద్ధి కోసం, రూ. 200 కోట్లతో మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను తమ ప్రాంతంలోనే నిర్మించాలని కోరుతూ గొంతు ఎత్తిన ప్రజా ప్రతినిధులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అత్యంత హేయమైన చర్య. నేడు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చందుర్తి పర్యటన నేపథ్యంలో, కేవలం వినతిపత్రం ఇవ్వడానికి సిద్ధమైన కమిటీ అధ్యక్షులు, వార్డు సభ్యుడు మర్రి రమేష్‌ను తెల్లవారుజామునే దొంగల్లా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం కాంగ్రెస్ ప్రభుత్వ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. ప్రజల సమస్యలు వింటామని ప్రగల్భాలు పలికే నాయకులు, కనీసం వినతిపత్రం తీసుకోవడానికి కూడా ధైర్యం లేక పోలీసులను అడ్డుపెట్టుకుని గొంతు నొక్కడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు. సొంత నియోజకవర్గ ప్రజలను చూసి ఎమ్మెల్యే భయపడటం ఆయన చేతకానితనానికి నిదర్శనమని, ఖాకీల నీడలో పర్యటనలు చేయడం ప్రజా పాలన అనిపించుకోదని స్థానికులు మండిపడుతున్నారు. వెనుకబడిన చందుర్తి ప్రాంత విద్యార్థుల భవిష్యత్తు కోసం ఒక మెగా స్కూల్ అడిగితే జైల్లో పెడతారా అని కుల సంఘాల పెద్దమనుషులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విలువైన ప్రభుత్వ భూములను విద్యాసంస్థల కోసం కాపాడుకోవాలని ప్రజలు పోరాడుతుంటే, ప్రభుత్వం మాత్రం అణిచివేతతో సమాధానం చెబుతోంది. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, చందుర్తి గడ్డపై కాంగ్రెస్ సాగిస్తున్న ఈ గూండాగిరికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ప్రజా క్షేత్రంలో ప్రజలను ముఖాముఖి కలిసే ధైర్యం లేని నాయకులు చందుర్తికి అన్యాయం చేస్తే సహించేది లేదని, అరెస్టయిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



## దుబ్బతండా పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవం

తొర్రూరు, మార్చి 6 వాయిస్ టుడే: తొర్రూరు మున్సిపాలిటీ పరిధి 5వ వార్డులోని ప్రభుత్వ డిఎన్టి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఓరుగంటి చైతన్య మాట్లాడుతూ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పుకోవడం గర్వకారణం అన్నారు. కష్టపడి చదివి ఉపాధ్యాయులుగా ఎదగాలని కోరారు. ఉపాధ్యాయులు ప్రేమ్ చందర్, సి అర్ పి కల్పన, అంగన్వాడీ టీచర్ ఫెరోజా, సోమి, విద్యార్థులు పాల్గొన్నారు.



## నగరంలోని సమస్యలు పరిష్కరించాలి

### జర్నలిస్టులకు ఇచ్చిన నివేషణ స్థలాలకు నిర్మాణ అనుమతులు మంజూరు చేయాలి : మాజీ మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్,మార్చి 06(వాయిస్ టుడే): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పాల్గొని మాట్లాడుతూ కరీంనగర్ లో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాల్సిందిగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం ప్రభాకర్ లకు విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు ఇచ్చిన నివేషణ స్థలాల పై ఆంక్షలు తీసివేసి వారికి నిర్మాణ అనుమతులు ఇవ్వాలని మంత్రులకు వినతి పత్రం అందించారు.



## లయన్స్ ఛారిటబుల్ కంటి ఆసుపత్రిలో రెటినా మాడ్యులర్ ఆపరేషన్‌ను ప్రారంభించినఎండీ శైలజ

కరీంనగర్,మార్చి 06(వాయిస్ టుడే): నగరంలోని రేకుర్తి డా మాడేకర్ లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రిలో రెటీనా మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్ ను మార్గదర్శి చిట్ ఫండ్ ఎండీ శైలజ కిరణ్ ప్రారంబించారు.ఈ సందర్భంగా శైలజ ఆవరణలో మొక్కను నాటి మాట్లాడుతూ కేవలం 50 రూపాయలకే వైద్య సేవలు అందించడం మరియు రోగులకు ఆర్ట్ టెక్నాలజీ చికిత్సను అందించడం పట్ల లయన్స్ క్లబ్ సభ్యులను ఆమె అభినందించారు.ప్రభుత్వం లయన్స్ కంటి ఆసుపత్రిని ఆదుకోవాలని మరియు మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని ఆమె సూచించారు.లయన్స్ కంటి ఆసుపత్రి అభివృద్ధికి మార్గదర్శి చిట్ నిధుల నుండి అన్ని సహాయం అందిస్తామని కూడా ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ హాస్పిటల్ చైర్మన్ కొండా వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదూరి సురేష్,కార్యదర్శి ప్రకాష్ హొళ్ల,కోశాధికారి బొమ్మ పవన్ కుమార్,కోల అన్నారెడ్డి పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ; మార్చి 06 (వాయిస్ టుడే) రంజాన్ మాసం సందర్భంగా వేములవాడ పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు,ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ముస్లిం సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం సమానత్వం, పరస్పర సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు..తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుందని పేర్కొన్నారు.




# రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల్లో బాగంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశం

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాప్రతినిధులు హాజరు

కరీంనగర్,మార్చి 06(వాయిస్ టుడే): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం ప్రభాకర్ హాజరయ్యి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో చేపట్టాల్సిన కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో గ్రామ స్థాయిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులలో బాగంగా ప్రజా ప్రతినిధులు,అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు.ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ కార్యక్రమాలు అందించడం ద్వారా ప్రజలకు భరోసా కల్పిస్తున్నదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.ప్రజలకు నమ్మకాన్ని విశ్వాసాన్ని కల్పించడంలో ప్రభుత్వం సక్సెస్ సాధిస్తున్నదని తెలిపారు.రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరాటంకంగా కొనసాగిస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా ప్రభుత్వం ప్రజల మెప్పు పొందుతున్నదని చెప్పారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపడుతున్నదని ఇందులో అందరూ పాల్గొనాలని కోరారు.రెండున్నర సంవత్సరాల కాలంలోనే ప్రభుత్వ అనేక విజయాల సొంతం చేసుకున్నదని పేర్కొన్నారు. విద్యా విధానంలో నూతన మార్పులు సంక్షేమ రంగంలో సత్ఫలితాలు సాధించడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు.99 రోజులపాటు ప్రజల వద్దకే పాలన చేపట్టడం వల్ల ప్రజలకు నమ్మకము విశ్వాసము భరోసా మరింత పెరుగుతుందని ఇందుకోసమే ప్రభుత్వం కష్టపడి పని చేస్తున్నదని ప్రభుత్వ విప్ శ్రీనివాస్ పేర్కొన్నారు.ప్రజలంతా స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా విజయవంతం చేసే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.కరీంనగర్లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మంత్రులకు విజ్ఞప్తి చేశారు.వచ్చే సమావేశం నిర్వహించే వరకు వీటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసినందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా రహదారిపై సెంట్రల్ లైటింగ్ సిస్టం



ఏర్పాటు చేయాలని కోరారు.పెండింగ్లో ఉన్న పనులన్నింటిని పై ప్రత్యేక దృష్టి సారించి యుద్ధ ప్రాతిపదిగిన కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నారాయణపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు మంత్రులు ప్రత్యేక చొరవ చూపాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విజ్ఞప్తి చేశారు.నారాయణపూర్ రిజర్వాయర్ కుడి ఎడమ కాలువ పనులు పూర్తి చేయాలని ఇందుకోసం 20 కోట్ల రూపాయలు విడుదల చేయాలని కోరారు.గతంలో 23 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.మెట్ట ప్రాంత రైతంగం సాగునీటి బాధలు తీర్చేందుకు ఈ పనులు పూర్తి చేయాలన్నారు.ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు.అదేవిధంగా కరీంనగర్ టు జగిత్యాల నేషనల్ హైవే రోడ్డు పనులు త్వరగా ప్రారంభించాలని కోరారు.అందుకు సంబంధించిన భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.చొప్పదండిలో సెంట్రల్ లైటింగ్ వర్క్ పనులు నడకన సాగుతున్నాయని వేగవంతం చేయాలని కోరారు.అదేవిధంగా కొండగట్టు అభివృద్ధికి నిధులు బడ్జెట్లో కేటాయించాలని సాగునీటి ఇబ్బందులు తీర్చేందుకు కృషి చేయాలని కోరారు.ఇటీవల చొప్పదండి నియోజకవర్గం లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం ఏటిసి పనులు డిగ్రీ కళాశాల నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.99 రోజులపాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు ముఖ్యమంత్రి ఆలోచన చేసి ఈ కార్యక్రమం చేపట్టడం అద్భుతమని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పేర్కొన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సాగుతున్నాయని తెలిపారు.పేదలకు సొంతింటి కల నెరవేరుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం.ఆరోగ్య శ్రీ వైద్య సేవలు.రోడ్ల అభివృద్ధి తోపాటు ఇతర అనేక కార్యక్రమాలను ప్రభుత్వం విజయవంతంగా కొనసాగిస్తున్నదని చెప్పారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక చాలా చక్కని కార్యక్రమం అని ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారులు అందరూ విజయవంతంగా సాగేలా సహకరించాలని ఎమ్మెల్యే విజయ రమణారావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పాటుపడుతున్నదని చెప్పారు.వేలాది మంది రైతులకు కల్పతరువైన కల్వల ప్రాజెక్ట్ ఆధునీకరణకు మంత్రులు ప్రత్యేక చొరవ చూపాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కోరారు.తద్వారా ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకున్నట్లు అవుతుందని చెప్పారు.అదేవిధంగా వీణవంకలో రహదారి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి మంత్రులు ప్రత్యేక చొరవ చూపాలని పాడి కౌశిక్ రెడ్డి విన్నవించారు.కోరుట్ల నియోజకవరామ మిగిలిపోయిన హాస్పిటల్,పాఠశాలల పనులు త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మంత్రులకు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిలు వంతెన నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేయాలని విన్నవించారు.కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి మంత్రులు సహకరించాలని ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.దేశాన్ని భయాందోళనలకు గురిచేస్తున్న సైబర్ క్రైమ్ మోసగాళ్ల ఆట కట్టించేందుకు పోలీస్ అధికారులు కఠినంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు కోరారు.ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన నియంత్రణ పద్ధతులు అవలంబించాలని కోరారు.డ్రగ్స్ నియంత్రణకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని పేర్కొన్నారు.ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలతో మమేకమై ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.ప్రజలంతా బాధ్యతయుతంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.సమాచార పబ్లిక్ రిలేషన్ శాఖ అధికారులు ఈ కార్యక్రమంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.




## భూ యజమాని అనుమతి లేకుండా కౌలు గుర్తింపు కార్ట్లు ఇవ్వాలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే) : కౌలు రైతులకు భూ యజమాని అనుమతి తో సంబంధం లేకుండా (లోన్ ఎల్జ్ బుల్టీ కార్ట్ లు) ఎల్ ఇ సి కార్డులు ఇవ్వాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టివి లక్ష్మణస్వామి, పంచకర్ల రంగారావు లు డిమాండ్ చేశారు.గన్నవరం మండల కేంద్రంలో కామ్రేడ్ చింతపల్లి పాపారావు భవనంలో గన్నవరం మండల కౌలు రైతు సంఘం 4 వ మహాసభ శుక్రవారం రామినేని రవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా లక్ష్మణస్వామి, రంగారావు లు మాట్లాడుతూ.. జిల్లాలో సొంత భూమి లేకుండా కౌలు వ్యవసాయం చేసే రైతులు అత్యధిక మంది ఉన్నారని, వాస్తవంగా వ్యవసాయానికి పెట్టుబడులు పెట్టేది శ్రమ చేసేది వారేనని కానీ పెట్టుబడి సహాయం మాత్రం వారికి అందడం లేదని అన్నారు, పట్టా భూమి ఆధారంగా పెట్టుబడి సహాయం ఇస్తున్నారే తప్ప వాస్తవ సాగుదారులైన కౌలు రైతులను మాత్రం ప్రభుత్వం గుర్తించడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించడంలేదని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు సందర్బంగా ఇచ్చిన హామీ మేరకు సొంత భూమిలేని కౌలు రైతులందరినీ గుర్తించి 20వేల రూపాయలు సహాయం అందిస్తామని, భూ యజమాని తో సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డు లు ఇస్తామని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ అమలు చేయాలంటే కౌలు రైతుల చట్టంలో మార్పు చేసి భూ యజమాని తో సంబంధం లేకుండా కార్డు ఇవ్వాలి, అదే విదంగా గ్రామ సచివాలయం పరిధిలో గ్రామ రెవెన్యూ అధికారి మరియు రైతు సేవ కేంద్రంలో వ్యవసాయ సహాయ అధికారి కౌలు రైతుల అధ్యయనం పరిశీలించి, గ్రామసభల ద్వారా కౌలు రైతులను గుర్తించి కౌలు చట్టం ముసాయిదానం ప్రకటించాలి అని కోరామని అయినా నేటి అసెంబ్లీ సమావేశాల సందర్బంగా అయినా చర్చించి అమలు చేస్తారని ఆశించామని ఎక్కడ కౌలు రైతుల ప్రస్తావన కాని వారి సమస్య లపై చర్చ గానీ జరగలేదని, ఇప్పటికైనా కౌలు రైతుల సమస్యల పై అసెంబ్లీలో చర్చించి ఎన్నికల సందర్బంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తొలుత మహాసభ ప్రారంభ సూచకంగా ఉయ్యూరు అంజయ్య సంఘ పతాకం ఎగరవేశారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు గా రామినేని రవిబాబు, కైలే ఏసుదాసు లను, మరో 7 గురు కమిటీ సభ్యులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కౌలు రైతులకు భూ యజమాని తో సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని మహాసభ మహాసభ డిమాండ్ చేసింది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఇఫ్తార్ విందు




నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)మార్చ్ 06: భైంసా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు రంజాన్ పవిత్ర నెల సందర్భంగా మైనారిటీ ముస్లిం సోదరుల కోసం ప్రత్యేకంగా ఇఫ్తార్ విందు ఘనంగా చేశారు .ఇఫ్తార్ అనేది రమజాన్ నెలలో ముస్లింలు ఉదయం నుండి సాయంత్రం వరకు ఉపవాసం ఉండి సూర్యాస్తమయం తరువాత తీసుకునే ఉపవాస విరమణ భోజనం. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కర్రోల్ల బుచ్చయ్య పాల్గొని మాట్లాడుతూ, భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని అన్నారు. కుల, మత, భేదాలు లేకుండా హిందూ--ముస్లింలు సోదర భావంతో కలిసి జీవించడం మన సమాజానికి గొప్ప సంప్రదాయం అని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కళాశాల ప్రాంగణంలో ఇఫ్తార్ విందు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సామరస్య భావం, స్నేహభావం పెంపొందించడం లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, అధ్యాపకురాళ్లు, సిబ్బంది మరియు విద్యార్థులు కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని ఆనందంగా జరుపుకున్నారు. అందరూ కలిసి ప్రార్థనలు చేసి ఉపవాసం విరమించుకొని సోదరభావంతో భోజనం చేశారు. కార్యక్రమం ఎంతో ఆధ్యాత్మిక వాతావరణంలో, పరస్పర గౌరవం మరియు ఐక్యత సందేశాన్ని చాటుతూ ఘనంగా నిర్వహించబడింది.

## 16వ వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ పనులకు శ్రీకారం

**ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు, పాల్గొన్న స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని ..**



మక్తల్ మార్చ్ 06 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డులో మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు, స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కురి పావని ప్రారంభించారు. నగరాభివృద్ధి నిధులలో భాగంగా 15 లక్షల రూపాయల నిధులతో 900 మీటర్ల మేర మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను ప్రారంభించినట్లు స్థానిక కౌన్సిలర్ అల్కురి పావని తెలిపారు. దీంతోపాటు దాదాపు కోటి రూపాయల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో పనులు ప్రారంభించామని అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో త్వరలోనే 16వ వార్డులో మరిన్ని అభివృద్ధి పనులకు చర్యలు చేపడతామని సూచించారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు కలాల్ శ్రీవిద్య నిరంజన్ గౌడ్, సరిత గోవిందరావు, రహీం పటేల్, వెంకటేశ్వర్లు, మహేష్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, నాయకులు అమర్ రెడ్డి, నీలప్ప, కట్టా సురేష్ గుప్తా, వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్లు శాలంబిన్ ఉమర్, ఫయాజ్, నేతలు అస్మోద్దీన్, శంకర్ ,వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అల్లీ పూర్ లో ప్రీమియర్ లీగ్

రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ అల్లీపూర్లో వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్లీ పూర్ ప్రీమియర్ లీగ్ సీజన్ 5 ని టాస్ వేసి సర్పంచ్ ఎంబారి గౌతమి ప్రారంభించారు. కార్యక్రమం లో మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మాజీ పాక్స్ చైర్మన్ యాదవనేని రాజలింగం,మజీ వార్డు సభ్యులు ముజాజ్, పోతు శీను మరియు గ్రామ నాయకులు, వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు, పాల్గొన్నారు.




## మానవత్వం చాటుకున్న దేగాం నివాసి పోల్కం సాయినాథ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 06: భైంసా పట్టణంలోని ఆరాధన హాస్పిటల్లో కష్టమొచ్చినప్పుడు ఎవరైనా సాయం చేస్తే బాగుండు అని కోరుకుంటాం.అది నేనే ఎందుకు కాకూడదని అనుకున్నాడు అతను. అందుకే అతను సాయం అనే పదం వినబడితే చాలు సొంత లాభం మానుకొని సేవ మార్గంలో అడుగులు వేస్తూ ఇతరుల కష్టాలను అర్థం చేసుకుంటూ,మానవత్వంతో సాయం అందించడంలో గొప్ప మనసు చాటుకుంటున్నాడు.కష్టకాలంలో "నేనున్నాను" అని చెపుతూ ఓదార్పునిస్తూ మరియు బాధితులలో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని, ధైర్యాన్ని నింపుతున్నాడు భైంసా మండలం దేగాం గ్రామ వాసి పోల్కం సాయినాథ్ ఈరోజు అత్యవసరంగా భైంసా ఆరాధన హాస్పిటల్ లో అన్నపూర్ణ అనే పేసెంట్ కు ఓం రక్తం కావాలి అని అనగానే వెంటనే స్పందించి వెళ్ళి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నాడు.ఈ కార్యక్రమం లో సింగరపు ప్రకాష్ గాడోళ్ళ నరేష్ సింగరపు విరాట్ అయన కు జీవనదార రక్తం సభ్యులు ధన్య వాదములు తెలిపారు.

## భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాలలో చేర్చాలి

**విశ్వజన కళా మండలి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మాస్టార్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)మార్చ్ 06: జై భీమ్ సేన, మానవ హక్కుల పరిరక్షణ సంఘం తెలుగు ఉమ్మడి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ప్రత్యేక సబ్జెక్టులుగా పాఠ్యాంశములలో చేర్చాలని డిమాండ్ తో దేశవ్యాప్తంగా 5 లక్షల కిలోమీటర్లు భారతదేశ రాజ్యాంగ పాఠ్యాంశ రథయాత్ర లో భాగంగా శుక్రవారం రోజు నిర్మల్ కు చేరుకున్నారు. భారత రాజ్యాంగ రథయాత్ర నాయకులకు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. కలెక్టర్ కార్యాలయంలో ఏవో కు మెమోరాండం సమర్పించడం జరిగింది. టీఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాస్టర్ జి మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాల లో సబ్జెక్టులుగా చేర్చాలని అన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాలలో రథయాత్ర ద్వారా ప్రయాణిస్తూ కోటి సంతకాల సేకరణ చేపడుతున్నామనీ అన్నారు. అనంతరము గోడ ప్రతులను కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు రాజ్యాంగం అంజన్న, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గట్టు అశోక్, జాతీయ కమిటీ సలహాదారులు మిడనల నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సలహాదారులు ఎర్ర అలెగ్జాండర్ ప్రభు, రాష్ట్ర కమిటీ మహిళా అధ్యక్షురాలు ఆవుల ఎస్తేరు రాణి, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఈ పురుషోత్తం లు తదితరులు పాల్గొన్నారు.



వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం 7 మార్చి 2026



## మహిళా సంఘాలతో గ్రామీణ మహిళల్లో ఆర్థిక చైతన్యం: డిపిఎం రమేష్ బాబు

ఝరాసంగం మార్చ్ 06 (వాయిస్ టుడే): ఝరాసంఘం, మహిళా సాధికారత సాధించడంలో మహిళా సంఘాల పాత్ర అమోఘమని నాన్ ఫామ్ డిపిఎం రమేష్ బాబు అన్నారు. శుక్రవారం. ఝరాసంగం.మండల కేంద్రంలోని పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం ఏర్పడిన సంఘాలు మొదట్లో 30 రూపాయల పొదుపుతో ప్రారంభమై 20వేల బ్యాంకు రుణం పొందేవారు. నేడు ఒక సభ్యురాలు 100 రూపాయల పొదుపు చేసుకుంటూ 20 లక్షల వరకు బ్యాంకు రుణం పొందుతున్నాడు. అలా తీసుకున్న రుణాన్ని క్రమం తప్పకుండా వాయిదాల ప్రకారం తిరిగి చెల్లిస్తూ బ్యాంకుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు సాగుతున్నారని ఇదే మహిళా సాధికారితకు నిదర్శనం అన్నారు. సంఘాల ఏర్పాటుతో మహిళల్లో చైతన్యం వచ్చిందన్నారు. మహిళా సంఘాల సభ్యులు ఎన్నో ఆదాయం వచ్చే కార్యక్రమాలు చేపట్టి ఆర్థిక సుస్థిరత సాధించారని ఆయన కొనియాడారు. గ్రామ సంఘాల అధ్యక్షులకు మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఏపిఎం బాగయ్య, సీసీలు మిట్టప్ప, తుక్కమ్మ, ఎస్తేర్ రాణీ, అమృత, శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెస్ అధ్యక్షురాలు మమత, కార్యదర్శి సంగీత, కోశాధికారి మమతా బెనర్జీ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.




## ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న ం యుద్ధం వెంటనే ఆపాలి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పందా) జిల్లా కార్యదర్శి కే రాజన్న**

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)మార్చ్ 06: ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న దుర్మార్గమైన, దురంకార,దాడులను, యుద్ధం వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలో,అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మ దాహన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కె రాజన్న మాట్లాడుతూ ప్రపంచ వనరులు కొల్లగొట్టడానికి ప్రపంచ వాణిజ,రాజకీయ, ఆర్థిక, ఆధిపత్యం కోసం అమెరికా దాని పెంపుడు జంతువు ఇజ్రాయిల్ మరో మరణవోహం చేస్తూ రక్తపు చేతులతో మానవత్వం ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నదని ,ఇది నగ్నమైన అమానుషమైన చర్యలకు దొంగ మూసుకు మాత్రమేనని అన్నారు. అమెరికా దురంకారంతో ఆయిల్ ఆధిపత్యం కోసం యుద్ధాలు చేయడం దుర్మార్గమైన చర్య అని ఈ యుద్ధాన్ని వెంటనే నిలిపివేయాలని అంతర్జాతీయ సంస్థలు జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఆస్తి నష్టం ప్రాణ నష్టం ధరలు పెరిగి సామాన్య ప్రజలకు జనజీవనం స్తంభించిపోయి కోల్పోలేదు పరిస్థితి ఏర్పడుతుందని కేవలం ఆయిల్ ఆధిపత్యం కోసమే దాడులు చేయడం దుర్మార్గమైన చర్య అని ఈ యుద్ధాన్ని ఆపి శాంతి కాపాడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఎం బక్కన్న ఆర్ రామ లక్ష్మణ్ ఎస్ గంగన్న పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కే లక్ష్మి ఎండిగపూర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలి: నిర్మల్ కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)మార్చ్ 06: నిర్మల్ జిల్లాలోని ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖలకు కేటాయించిన పనులన్నీ ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలన్నారు గ్రామీణ పట్టణ ప్రాంతంలో ప్రత్యేక పారిశుద్ధ పెండింగ్ ఫైల్ పరిష్కారం వైద్య ఆరోగ్య కార్యక్రమాలు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ కలెక్టర్ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## కొత్తకాపు ఈశ్వరమ్మ మండపము ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. సిద్దం.ఉజ్వల్ రెడ్డి

ఝరాసంగం. మార్చి 06 (వాయిస్ టుడే): జహీరాబాద్ పట్టణంలోని మాణిక్ ప్రభు విధి ప్రాంతానికి చెందిన కొత్తకాపు కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు శుక్రవారం నూతనంగా నిర్మించిన కొత్తకాపు ఈశ్వరమ్మ మండపాన్ని జహీరాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి గార్లతో కలిసి ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. సిద్దం.ఉజ్వల్ రెడ్డి గారు.వారికి కొత్తకాపు కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో వారితో పాటు సిడిసి చైర్మన్ ముబీన్,జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి,మాజీ వైస్ యం.పి.పి రాములు,సీనియర్ నాయకులు పట్లోళ్ళ.శ్రీకాంత్ రెడ్డి,సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి,కౌన్సిలర్ అరుణ్ కుమార్,యూత్ కాంగ్రెస్డసీనియర్ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి,అశ్విన్ పాటిల్,కిరణ్ కుమార్ గౌడ్,రవి,పవన్ మరియు కొత్తకాపు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిక్కవరం సుందరయ్య చెరువులో ప్రమాదవశాత్తు పడి ముగ్గురు విద్యార్థుల మరణించటం తీవ్రంగా కలిచివేసింది

**విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**




కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): అక్రమ తవ్వకాల వల్ల అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల అనంతరం మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. గడిచిన 21 మాసాలుగా నియోజకవర్గంలో పరిశ్రమలు, సిడాక్ (జ-ణూజ), కృష్ణా యూనివర్సిటీ వంటివి తీసుకురావడానికి ఎంతో కష్టపడి పని చేశానని, కొన్ని విషయాలు ఆనందాన్నిచ్చినా మరికొన్ని బాధ కలిగిస్తున్నాయని ఆయన అన్నారు. శాసనసభలో విప్గా ఉన్నందున క్వశ్చన్ అవర్లో మాట్లాడే అవకాశం ఉండదని, అందుకే జీరో అవర్లో గన్నవరం సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. అయితే, గడిచిన మూడు రోజులుగా ఎమ్మెల్యేగా తాను చాలా బాధపడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 3వ తేదీన చిక్కవరం గ్రామంలోని సుందరయ్య చెరువులో పడి ముగ్గురు విద్యార్థులు చనిపోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని వెంకట్రావు తెలిపారు. మృతుల్లో 8వ తరగతి చదువుతున్న దుప్పుల వినయ్కుమార్ (14), 10వ తరగతి విద్యార్థి బిళ్ళ మోహన్ సాయి (15), మరియు ముచ్చ వెంకట జోసెఫ్ (15) ఉన్నారని పేర్కొన్నారు. ఆ రోజు రాత్రి 10:30 గంటలకు రెండు బాడీలు దొరికితే, మూడో బాడీ 12 గంటల తర్వాత దొరికిందని.. విప్గా సభలో బాధ్యతలు ఉండటం వల్ల ఆ రోజున పరామర్శకు వెళ్లలేకపోయానని అన్నారు. చనిపోయిన పిల్లలంతా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన సెంటరింగ్, రాడ్ బెండింగ్, పెయింటింగ్ పనులు చేసుకునే వారి బిడ్డలని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో అక్రమంగా చెరువులు, క్వారీలు తవ్వడం వల్లే గత 4-5 ఏళ్లలో 34 మందికి పైగా చనిపోయారని, అందులో 90% విద్యార్థులేనని ఆరోపించారు. దీనికి సమాధానం ఎవరు చెప్పాలని ఆయన ప్రశ్నించారు. గతంలో సావారుగూడెంలో చనిపోయినప్పుడు కలెక్టర్తో మాట్లాడి డబ్బులు ఇప్పించానని, కానీ డబ్బుల వల్ల పోయిన ప్రాణం తిరిగిరాదని అన్నారు. ఈ 34 మంది మరణాలు గత పాలకుల శాపమని, వాళ్ల ఉసురు కచ్చితంగా తగులుతుందని వ్యాఖ్యానించారు. ఈ అంశంపై అసెంబ్లీలో మాట్లాడదామంటే మూడు రోజులుగా జీరో అవర్ లేదని, విప్గా ఉన్నందున కాలింగ్ అటెన్షన్ ఇచ్చే అవకాశం లేదని, క్వశ్చన్ అవర్లో ఇంప్లీడ్ అయ్యే సందర్భం రాలేదని అందుకే మీడియా ముందుకు వచ్చానని చెప్పారు. బాపులపాడులో 53, గన్నవరంలో 28, ఉంగుటూరులో 3 చెరువుల చుట్టూ తక్షణమే ఫెన్సింగ్ ఏర్పాటు చేయకపోతే ప్రజల ప్రాణాలకు ముప్పు ఉంటుందని హెచ్చరించారు. ఈ విషయంలో మైనింగ్ మంత్రికి, జిల్లా కలెక్టర్కు అర్జీ ఇచ్చానని, బాధితులకు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అక్రమంగా చెరువులు తవ్విన వారిపై మర్డర్ కేస్ బుక్ చేయాలని డిమాండ్ చేశారు. ఏ గ్రామంలో చెరువు తవ్వడానికి ఎవరు పర్మిషన్ ఇచ్చారో తేలాలన్నారు. గత ఎంఆర్ఓ పాత్రపై విచారణ జరగాలని కోరారు. 30 నుంచి 150 అడుగుల లోతు వరకు అక్రమంగా మట్టి తవ్వేసి విద్యార్థులు చనిపోతుంటే తాను విట్నెస్గా ఉండదలచుకోలేదని తెలిపారు. టెక్నాలజీ పెరిగిన ఈ రోజుల్లో చెరువు ఎంత లోతు తవ్వారో కొలవడం కష్టం కాదని,కానీ కొంత మంది అలసత్వం వహిస్తున్నారని.. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. గన్నవరానికి తనతో సహా 11 మంది ఎమ్మెల్యేలు పనిచేశారని, ఏ ఎమ్మెల్యే చేయని విధంగా గత ఎమ్మెల్యే కొండలను, గుట్టలను మాయం చేశారని విమర్శించారు. గ్రావెల్ అడ్డగోలుగా తవ్వేసి ఆ డబ్బుతో ఏం చేసుకుంటారని అక్రమ మైనింగ్ చేసిన వారిని ప్రశ్నించారు. అమరావతికి గ్రావెల్ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. బిఎస్ఆర్ఎల్, ఎన్సిసి, మెగా, ఆర్విఆర్ వంటి కంపెనీలకు ఇచ్చిన 490 ఎకరాల్లో గ్రావెల్ లేదని, అదంతా ముందే అక్రమంగా తవ్వేశారని ఆరోపించారు. గన్నవరం దోపిడీకి గురైందని, అందుకే ఇక్కడికి డిఎంఎఫ్ ఫండ్స్ ఎక్కువగా ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం రోజున కూడా గన్నవరం వేదికగా మాజీ ఎమ్మెల్యే అనుచరుడు 7 కోట్ల రూపాయల చెక్కు ప్రభుత్వం నుంచి డ్రా అయిందంటే మైనింగ్ మాఫియా ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. అలాగే లక్ష్మీ ఇన్ఫ్రా కంపెనీ నిడమానూరు హైవే వేసేందుకు వాడిన పోలవరం మట్టి, విటిపిఎస్ బూడిద విషయంలో జరిగిన అక్రమాలపై కూడా విచారణ జరగాలని కోరారు. కొండపావులూరులో హౌస్ సైట్స్ పేరుతో 25-30 అడుగుల లోతు వరకు గ్రావెల్ మాయం చేశారని ఆరోపించారు. గుడివాడ, గన్నవరం, పామర్రు మాజీ ఎమ్మెల్యేల ఆస్తుల మీద ఎంక్వైరీ చేస్తే అక్రమాలు తెలుస్తాయని, అవసరమైతే తన ఆస్తుల మీద కూడా విచారణకు సిద్ధమని సవాల్ చేశారు. కొండపావులూరులో 784 ఎకరాల మేర తవ్వకాలు జరిగాయని, దీనిపై విచారణ చేపట్టాలని మంత్రిని, కలెక్టర్ను కోరానని చెప్పారు. ఆ పసిపిల్లల ఆత్మశాంతి కోసం ప్రార్థిస్తున్నానని ఆ కుటుంబాలను వ్యక్తిగతంగా ఆదుకుంటానని చెప్పారు. రాబోయే కాలంలో ఇలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అలానే ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, చెరువులకు ఫెన్సింగ్ వేయాలని కోరారు. మైనింగ్ కంపెనీలు సక్రమంగా పని చేయాలి తప్ప ఎవరి ఉసురు తీయకూడదని యార్లగడ్డ వెంకట్రావు హితవు పలికారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం

మక్తల్ మార్చ్ 6 వైస్ టుడే ప్రతినిధి: లయన్స్ క్లబ్ మక్తల్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు సత్యాంజనేయులు ఆధ్వర్యంలో ప్రోగ్రాం ఛైర్మన్ అనుగొండ శ్రీనివాసులు, పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సహకారంతో శుక్రవారం లయన్స్ భవన ఆవరణలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా సుమారు వంద మంది వరకు కంటి పరీక్షలు చేయించుకోగా... దాదాపు 60 మంది వరకు కంటి శస్త్ర చికిత్సల కోసం పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి కి తరలించామని తెలిపారు. ఇప్పటి వరకు వేలాది మందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయించామని చెప్పారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ అంజన్ కుమార్, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, అంబాదాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ లో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక ప్రారంభం



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)మార్చ్ 06: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకశీగా చేపట్టిన 99 రోజుల ప్రజాబలం ప్రగతి ప్రణాళికను నిర్మల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ ప్రారంభించారు. పట్టణంలోని 30 40 వ వార్డులో పర్యటించి పరిసరాల పరిశుభ్రత తాగునీటి పొదుపుపై ప్రజలు వ్యాపారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అడపా విజయలక్ష్మి. ఎస్ పి రాజు మున్సిపల్ అధికారులు పాల్గొని పరిశుభ్రత పనులను పర్యవేక్షించారు.

## హుజూర్ నగర్ 20వ వార్డులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

**కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్**



హుజూర్ నగర్ మార్చి 06 (వాయిస్ టుడే ప్రతిది) : హుజూర్ నగర్, మున్సిపల్ పరిధిలోని 20 వ,వార్డులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. శుక్రవారం పురపాలక సంఘ కార్యాలయ పరిధిలో 20వార్డ్ నందు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. 20వ వార్డులో నిర్వహించిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు పారిశుధ్య కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సమావేశములో వైస్ ఛైర్మన్ తన్నీరు మల్లిఖార్జున రావు, కమిషనర్ బి. శ్రీనివాస్, అన్నీ వార్డుల కౌన్సిలర్లు, కార్యాలయ అన్నీ విభాగముల విభాగాధిపతులు , మెప్మా సిబ్బంది , కార్యాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ ఆలయంలో ఘనంగా గోపూజ



హుజూర్ నగర్ మార్చి 06 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో గల శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు కుంకుమ పూజ నిర్వహించిన అనంతరం గోపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు హరీష్ కుమారా చార్యులు, యరగాని గురవయ్య, లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్ రావు, శ్రీకాంత్, సంతోష్ రెడ్డి, ఇందిర, లక్ష్మీ, అరుణమ్మ, అద్వైత, రాధమ్మ, ఆలయ సిబ్బంది వై. కిరణ్ గౌడ్, వై. రమేష్, వై. ఉపేందర్ పాల్గొన్నారు.



## మతసామరస్యానికి ప్రతిక ఇఫ్తార్ విందు

**మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్**

హుజూర్నగర్: మార్చి 06 (వాయిస్ టుడే ప్రతినిధి) : పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని హుజూర్నగర్ పట్టణంలోని ఉస్మానియా మసీదులో ముస్లిం యువకులు ఘనంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ,మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని పవిత్ర రంజాన్ మాసం, ఉపవాస దీక్షల ద్వారా మనుషుల్లో సహనం, సేవాభావం, సోదరభావం పెరుగుతాయని అన్నారు. ముస్లిం సోదరులు పాటిస్తున్న ఉపవాసాలు సమాజానికి ఐక్యత, శాంతి, పరస్పర గౌరవం అనే సందేశాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి జీవించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు.



## యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్ కుమార్తె పుట్టినరోజు వేడుకలు

ఝరాసంగం, మార్చి 06(వాయిస్ టుడే) : జహీరాబాద్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్ కుమార్తె జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో ఝరాసంగం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మరియు వార్డు మెంబర్ ఎం.డి. ఇస్మాయిల్, నాయకులు సి.హెచ్. దత్తు, ఇస్రావుల్ హక్ తదితరులు పాల్గొన్నారు. వీరందరూ చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

## మతసామరస్యానికి ప్రతీక సాగరమాత మహోత్సవాలు

**7 నుంచి మూడురోజుల మహోత్సవాలు తెలుగు రాష్ట్రాల నుండి రానున్న భక్తులు**






నాగార్జునసాగర్ మార్చ్ 6 (వాయిస్ టుడే) : నాగార్జునసాగర దక్షిణ విజయపురి లోని సాగరమాత (మేరీమాత) ఆలయం మతసామరస్యానికి ప్రతీకగా నిలిచింది. ఈఆలయం కు క్రైస్తవులతో పాటుగా ఇతరు లను సైతం ఇక్కడి రావడం విశే షం. ప్రతీ ఏడాది మార్చి 7.8 వ తేదీలలో ఇక్కడ సాగరమాత మహోత్సవాలు నిర్వహిస్తారు. ఈ మహోత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాల నుం డి భక్తులు వారిగా వచ్చి ఇక్కడ జరిగే ప్రత్యేక పూజల లో పాల్గొంటారు. ఏ క్రైస్తవ దేవాలయలో లేని విధం గా సాగరమాత ఆల యంలో కొబ్బరికాయలు కొట్ట డం, మొక్కుబదులుగా తలనీలాలు సమర్పించే పూజా విధానం ఇక్కడ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. దేశంలో వివిధ ప్రాంతాల ప్రజలు అనుగునంగా మేరీ మాత పేర్లతో పిలు తమిళనాడులో వేలంగిని మాతగాను, నాగార్జునసాగర్ వద్ద ఉన్న సాగర మాత గా భక్తులు ఆరాదిస్తున్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**